# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 18.03.2025 | 24 క్యారెట్లు 89,478.00 | కిలో వెండి 1,07,784.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:147

www.vishalabharati.com




## తెలంగాణ నేతల సిఫారసు లేఖలకు ఓకే

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన టీటీడీ
- వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతి
- ఈ నెల 24 నుంచి అనుమతిస్తామని ప్రకటన

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. ఈ మేరకు టీటీడీ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆది, సోమవారం (సోమ, మంగళవారం దర్శనాలకు) మాత్రమే లేఖలు స్వీకరిస్తామని తెలిపింది. బుధవారం, గురువారం రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు

..మిగతా 2 లో

## అమెరికాలో ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- టేకులపల్లికి చెందిన ప్రగతిరెడ్డి, ఆమె కుమారుడు, అత్త దుర్మరణం




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణవాసులు మృత్యువాత పడ్డారు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్

..మిగతా 2 లో

## హైడ్రా ముసుగులో దందా

- ఓ వైపు నోటీసులు.. మరోవైపు లావాదేవీలు
- కమిషనర్ రంగనాథ్ కనీసం ఫోన్ ఎత్తరు
- నా పరిస్థితే ఇట్లుంటే సామాన్యుడి గతేంది?
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్



..మిగతా 2 లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు



- విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో కోటా
- రెండు బిల్లులకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం
- నేడు మండలికి.. ఆమోదం తర్వాత కేంద్రానికి
- అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తెద్దాం
- అన్ని పార్టీల లీడర్లు కలిసొస్తే ప్రధానిని కలుద్దాం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదింపజేసుకుందాం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- కేంద్రం ఆమోదించాలని ప్రధానికి లేఖ
- మద్దతు కోసం అఖిలపక్షంతో కలుస్తామని విన్నపం

> *బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సమావేశమైన సభలో మొత్తం ఐదు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాలు, తెగలకు విద్యాసంస్థల్లో సీట్లు, రాష్ట్ర సర్వీసుల్లో నియామకాలు-2025, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు-2025 బిల్లులు రెండింటినీ కలిపి సభలో చర్చించారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. వీటిపై చర్చించిన అనంతరం అన్ని పక్షాలు ఆమోదం తెలిపాయి. ఈ బిల్లులను శాసనమండలి ఆమోదించిన అనంతరం (బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన) పార్లమెంట్ ఆమోదానికి పంపనున్నారు.

**రాహుల్ గాంధీ హామీ మేరకే..**

బీసీ బిల్లులపై చర్చ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది కాంగ్రెస్ పార్టీ ఎజెండా. బీసీలకు 37శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును గతంలో అసెంబ్లీ ఆమోదించింది. దానికి సంబంధించిన తీర్మానం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. సాంకేతిక కారణాల రీత్యా గతంలో చేసిన తీర్మానం ఉపసంహరించుకుని, కొత్తగా అసెంబ్లీ తీర్మానం చేసింది. బిల్లుకు మద్దతు ఇచ్చిన పక్షాలకు ధన్యవాదాలు తెలుపుతున్నాం. కేంద్రంలో అధికారంలోకి వస్తే దీన్ని అమలు చేస్తామని మా నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అడుగులు వేస్తోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించబోనని చెప్పారు. ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుదామన్నారు.

**అందరం వెళ్లి ప్రధానిని కలుద్దాం..**

"పార్లమెంటులో ఆమోదం పొందితేనే రిజర్వేషన్ పెంపు అమలవుతుంది. అందుకే శాసనసభ నాయకుడిగా కేసీఆర్‌కు,

..మిగతా 2 లో



## అంతరిక్షం నుంచి భూమికి

- తొమ్మిది నెలల తర్వాత తిరిగొస్తున్న సునీతా విలియమ్స్
- రేపు ఉదయానికి భూమిపై ల్యాండింగ్

2 లో

## 11 మంది సెలబ్రిటీలపై కేసు

- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసిందుకే
- త్వరలో విచారించేందుకు పోలీసుల ఏర్పాట్లు
- ప్రచారకర్తల్లో ఎక్కువ శాతం బిగ్ బాస్‌బ్యాచ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బెట్టింగ్ యాప్ లు ప్రమోషన్ చేస్తున్న వారిపై పోలీసుల కొరడా ఝులిపిస్తున్నారు. 11మంది తెలుగు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో విష్ణుప్రియ, బండారు శేషసాయిని సుప్రిత,

..మిగతా 2 లో

## జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌వద్దు

- అలా చేస్తే దక్షిణాదికి తీవ్ర నష్టం
- శాస్త్రీయ విధానం కనుగొనే వరకూ ఈ ప్రక్రియను వాయిదా వేయాలి
- అఖిలపక్ష భేటీలో నేతల అభిప్రాయం
- సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ దూరం
- మరిన్ని సమావేశాలు జరుగుతాయన్న జానారెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని వివిధ పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాలకు ప్రయోజనం కలిగేలా శాస్త్రీయ విధానం

..మిగతా 2 లో

## ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు

- ప్రధాని నరేంద్ర మోడీ
- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో భేటీ
- పలు అంశాలపై ఇరుదేశాల ఒప్పందం

..మిగతా 2 లో




## దేశంలో 45 శాతం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

- ఏపీలో 79 శాతం, తెలంగాణలో 69 శాతం
- ఏడీఆర్ నివేదికలో వెల్లడి

2 లో

## రేవంత్ ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో తెలుసు..

- ఆయన ఎఫైర్లన్నీ బయటపెడతా
- రోజూ 5 గంటలకు అక్కడికి వెళ్తాడు
- రాష్ట్ర ఆదాయం తగ్గిందని ఒప్పుకున్నాడు
- బంగారం లాంటి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు
- గాసిప్స్ మీద ఉన్న శ్రద్ధ గవర్నెన్స్ మీద లేదు
- ఎంఐఎంకు మేమేంటో చూపిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలుసని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్.. మీడియా పాయింట్ లో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలపై పలు కీలక



..మిగతా 2 లో



## కేటీఆర్, హరీష్ రావుతో తీన్మార్ మల్లన్న భేటీ

- బీఆర్ఎస్‌లోకి వెళుతున్నారా..?
- రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చ
- బీసీ హక్కుల కోసమే కలిశానన్న మల్లన్న
- త్వరలో రాష్ట్రంలో కీలక పరిణామాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ తీన్మార్

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
18.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులివ్వండి

- మౌలిక వసతులకు తక్షణం అవసరం
- టీయూఎఫ్ఐడీసీ చైర్మన్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతి
- సానుకూలంగా స్పందించిన చైర్మన్ నరసింహా రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తొర్రూరు మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TUFIDC) చైర్మన్ చల్ల నరసింహా రెడ్డిని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కోరారు. సోమవారం నాడు మాసాబ్ ట్యాంక్‌లోని DC & CP భవనంలో చైర్మన్ చల్ల నరసింహా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తొర్రూరు మున్సిపాలిటీలో మౌలిక వసతుల మెరుగుదలకు తక్షణ నిధుల అవసరముందని తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, స్మార్ట్ లైటింగ్ వంటి అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరముందని వివరించారు. ప్రజలకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను సేకరించి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థనపై TUFIDC చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే వీటిపై కార్యాచరణ రూపొందించి, అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభించేందుకు సహకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాం. మున్సిపాలిటీలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరాం. చైర్మన్ స్పందన ఆనందదాయకం. త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభమవుతాయని విశ్వసిస్తున్నాం" అని పేర్కొన్నారు.

## ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు చర్చలు ప్రారంభించాలని భారత్, న్యూజిలాండ్ నిర్ణయించాయి. రక్షణ, భద్రతాపరమైన సంబంధాలు బలోపేతం సహా సంస్థాగతపర్చాలని నిశ్చయించాయి. రక్షణ రంగంలో సహకారం కోసం రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని అంగీకారానికి వచ్చాయి. భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, వ్యవసాయం, విద్య, రక్షణ రంగాల్లో సంబంధాలను విస్తృతపర్చుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి భారత్, న్యూజిలాండ్ మద్దతిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాలు అభివృద్ధి విధానాలు విశ్వసిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలు గురించి ప్రధాని మోదీతో చర్చించానని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ తెలిపారు. ఉగ్రవాదంపై మా ఇద్దరిదీ (న్యూజిలాండ్ ప్రధాని) ఒకే అభిప్రాయమని ప్రధాని మోద అన్నారు. 2019 మార్చి15న క్రైస్ట్ చర్చిపై ఉగ్రదాడి జరిగినా లేదా 2008 ముంబయి దాడులు అయినా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఆమోదయోగ్యం కాదని తెలిపారు. ఉగ్రవాదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదంపై భారత్, న్యూజిలాండ్ కలిసి పనిచేస్తాయని.. న్యూజిలాండ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలపై మా ఆందోళనను తెలియజేశామన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

తరువాయి భాగం

భాజపా నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా. అందరం కలిసి ప్రధాని వద్దకు వెళ్లి రిజర్వేషన్ పెంపును సాధించుకుందాం. అందుకు నేను నాయకత్వం వహిస్తా. ఇప్పటికే 100కిపైగా రాజ్యాంగ సవరణలు చేసుకున్నాం. అందరం కలిసికట్టుగా వెళ్తే ఇది కూడా ఎందుకు సాధ్యం కాదు? ప్రధాని అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను కోరుతున్నా. అపాయింట్‌మెంట్ కోరుతూ ప్రధానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశిస్తున్నా. బండి సంజయ్‌కు కూడా లేఖ కాపీ పంపండి. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని కలిసి విన్నవించేందుకు సమయం తీసుకునే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అప్పగిస్తున్నా. ప్రస్తుత పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే రిజర్వేషన్ పెంపును ఆమోదించేలా చేసుకుందాం. రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని సుప్రీంకోర్టు ఎందుకు అంటుందంటే.. 50 శాతం దాటాలంటే అందుకు సరైన లెక్కలు ఉండాలి. కులాలవారీగా జనాభా లెక్కలు చెప్పకుండా రిజర్వేషన్ ఎలా పెంచుకుంటారని సర్వోన్నత న్యాయస్థానం అడుగుతోంది. రాష్ట్రంలో చేసిన కుల గణన లెక్కలు సరైనవేనని హామీ ఇస్తున్నా. రాష్ట్రంలో మొత్తం 56.36 శాతం మంది బీసీలున్నారు. వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లు పెట్టాం. దాన్ని సాధించే వరకు విశ్రమించేది లేదు'' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**కలిసేందుకు అనుమతివ్వాలని ప్రధాని మోదీకి లేఖ..**

తెలంగాణలో స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరారు. సంబంధిత రెండు బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని, దీనికి కేంద్రం మద్దతు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిస్, సీపీఐ పార్టీల నాయకులతో ప్రధానిని కలిసేందుకు అనుమతించాలని విన్నవించారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాశారు. ''తెలంగాణవ్యాప్తంగా సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కులగణనపై ఇంటింటా సమగ్ర సర్వే ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించింది. సర్వేలో సేకరించిన డేటాను అధ్యయనం చేసిన అనంతరం దాని ఆధారంగా ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా రెండు బిల్లులను ప్రవేశపెట్టాం. వీటికి అన్ని పార్టీల నుంచి సంపూర్ణ మద్దతు, ఆమోదం లభించాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం మద్దతు అవసరమనే అభిప్రాయం వ్యక్తమైంది. మీ మద్దతు కోసం ఐదు పార్టీల ప్రతినిధి బృందంతో మిమ్మల్ని కలిసేందుకు వీలైనంత త్వరగా అనుమతించాలని కోరుతున్నాను'' అని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ నేతల సిఫారసు లేఖలకు ఓకే

తరువాయి భాగం

(ఏ రోజుకు ఆ రోజే) లేఖలు అనుమతిస్తామని స్పష్టం చేసింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ మాత్రమే (ఆరుగురు భక్తులకు మించకుండా) స్వీకరిస్తామని వెల్లడించింది. ఈ విధానం మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఏపీ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తున్నారు. ఇకపై శనివారం (ఆదివారం దర్శనం కోసం) స్వీకరించనున్నట్లు టీటీడీ పేర్కొంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలు, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని తిరుమల తిరుపతి దేవస్థానానికి సహకరించాలని ప్రకటనలో కోరింది. సిఫారసు లేఖల విషయమై తాజాగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కూడా స్పందించారు. అవసరమైతే ఈ విషయంలో చంద్రబాబును కూడా కలుస్తానని చెప్పారు. ఈలోపే టీటీడీ నుంచి ప్రకటన వెలువడడం గమనార్హం. సిఫార్సు లేఖల విషయంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల పట్ల టీటీడీ వ్యవహరించిన తీరుపై ఇటీవల శ్రీవారి దర్శనానికి వెళ్లిన బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లిన ఆయన.. లెటర్ల అంశంపై మాట్లాడారు.

# హైడ్రా ముసుగులో దందా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైడ్రా పనితీరుపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. హైడ్రాతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని, ఒకవైపు హైడ్రా పేరుతో నోటీసులు ఇస్తారని.. మరోవైపు వాటిపై చర్యలుండవని ఆయన మండిపడ్డారు. శాసనసభ లాబీ లో సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'హైడ్రా పేరుతో లావాదేవీలు జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మ్యాన్‌హట్టన్ భూ వివాదంపై ఫిర్యాదు చేయడానికి హైడ్రా కార్యాలయానికి వెళ్లాను. నా ఫిర్యాదు స్వీకరించినట్టు రశీదు ఇవ్వాలని హైడ్రా సిబ్బందిని అడిగా. కానీ, వారు రశీదు ఇవ్వలేమని నాతో చెప్పారు. ఇదెక్కడి చోద్యం. రశీదు ఇవ్వకపోతే ఫిర్యాదుపై చర్యలు తీసుకున్నారో.. లేదో ఎలా తెలుస్తుంది? ఇదే విషయమై స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫోన్ చేస్తే ఆయన లిఫ్ట్ చేయలేదు. ఎమ్మెల్యేనైన నా పరిస్థితే ఇలా ఉంటే ఇక సాధారణ పౌరుల పరిస్థితి ఏంటి? హైడ్రా తీరుతో సీఎం రేవంత్‌రెడ్డికి కూడా చెడ్డ పేరు వస్తున్నది' అని అనిరుధ్‌రెడ్డి తెలిపారు.

# 11 మంది సెలబ్రిటీలపై కేసు

తరువాయి భాగం

ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతు చౌదరి , టేస్టీ తేజ, యాంకర్ శ్యామల, కిరణ్ గౌడ్, అజయ్, సన్నీ యాదవ్, సుదీర్‌లపై గేమింగ్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 318(4), 3, 3(A), 4 TSGA, 66D ITA Act2008 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ పై పోలీసులు గత కొన్ని రోజులుగా నిఘా ఉంచారు. దీంతో డబ్బు కోసం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పై కేసులు నమోదు చేస్తూ కటకటాల్లోకి నెడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ప్రముఖ తెలుగు యూట్యూబర్లైన భయ్యా సన్నీ యాదవ్, హర్ష సాయి తదితరులపై కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ వల్ల అప్పుల పాలై తెలంగాణలో గతేడాది వెయ్యి మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో యువతతో పాటు చిరు వ్యాపారులు, చిరు ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రముఖ యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌తో యాప్స్‌ను ప్రమోట్ చేయించుకుంటూ.. సామాన్యులను తమ విషవలయంలోకి యాప్స్ నిర్వాహకులు లాక్కుంటున్నారు. ఈ దందాకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వార్ మొదలైంది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారాన్ని ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకున్నది. వీటిని ప్రమోట్ చేసేవాళ్లపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

# కేటీఆర్, హరీష్ రావుతో తీన్మార్ మల్లన్న భేటీ

తరువాయి భాగం

మల్లన్న అకస్మాత్తుగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కనిపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాన ప్రతిపక్షం నేతలైన కేటీఆర్, హరీశ్ రావులను ఆయన కలిసి, బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం అనంతరం, మల్లన్న బీఆర్ఎస్ వైపు వెళ్తున్నారా అనే ఊహాగానాలు రాజుకున్నాయి.

తీన్మార్ మల్లన్న గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వర రెడ్డిపై తీవ్రమైన పోటీ ఇచ్చారు. కానీ, తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ నాయకత్వంపై ఆయన తరచుగా ఆరోపణలు చేస్తూ వచ్చారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ప్రత్యక్షంగా బీఆర్ఎస్ కార్యాలయంలో కనిపించడం కొత్త రాజకీయ సమీకరణలపై సందేహాలను పెంచింది.

కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ అనంతరం, మల్లన్న తన రాజకీయ భవిష్యత్తుపై ఓ స్పష్టమైన దిశలో నడవాల్సిన అవసరం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరే అవకాశాలు తక్కువగా ఉండటంతో, ఇతర పార్టీలు లేదా స్వతంత్రంగా పోరాడే అంశాలను పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో బీఆర్ఎస్ నేతలతో భేటీ కావడం రాజకీయం మారుతోందన్న సంకేతాల్ని ఇస్తోంది.

అయితే, మల్లన్న మాత్రం తాను బీసీ హక్కుల కోసం కేటీఆర్, హరీశ్ రావులను కలిశానని స్పష్టం చేశారు. కానీ, రాజకీయ విశ్లేషకులు మాత్రం దీనిని మరో విధంగా చూస్తున్నారు. బీఆర్ఎస్ తన బలాన్ని పునరుద్ధరించుకునే ప్రయత్నంలో భాగంగా, తనతో విభేదించిన నేతలతో బంధాలను మెరుగుపర్చే ప్రయత్నం చేస్తోందా లేక మల్లన్న తన కొత్త రాజకీయ ప్రయాణానికి బీఆర్ఎస్‌తో తెర తీస్తున్నారా అన్నది తేలాల్సిన విషయమే. ఇదిలా ఉంటే, మల్లన్న భవిష్యత్ రాజకీయ ప్రణాళికపై త్వరలోనే స్పష్టత రావొచ్చు. ప్రస్తుతం ఆయన బీసీ ఉద్యమంపై దృష్టి పెట్టినప్పటికీ, దీని వెనుక రాజకీయ వ్యూహం ఉందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌తో భేటీ తరువాత ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌వద్దు

తరువాయి భాగం

కనుగొనేంత వరకూ ఈ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు. నియోజకవర్గాల పునర్విభజనపై సోమవారం అసెంబ్లీ ఆవరణలోని కమిటీ హాల్‌లో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, ఎంఐఎం, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు ఈ సమావేశంలో పాల్గొని తమ పార్టీ అభిప్రాయాలను తెలియజేశారు. మాజీ మంత్రి జానారెడ్డి నేతృత్వంలో దాదాపు గంటపాటు ఈ సమావేశం జరిగింది. డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరిగినట్లయితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని సమావేశంలో పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాలలో జనాభా నియంత్రణ పద్ధతులు కఠినంగా అనుసరించడం ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా నియంత్రణ పాటించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పుడున్న 543 పార్లమెంటు స్థానాలను జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్రాల వారిగా ఉన్న సీట్ల ప్రాతిపదికన పర్సంటేజీ పెంచినట్లయితే సమన్యాయం జరుగుతుందని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇదే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డీలిమిటేషన్ కమిటీపై ఒత్తిడి తీసుకొచ్చి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూసుకునేందుకు ఇతర దక్షిణాది రాష్ట్రాలతో కలిసి ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

డీలిమిటేషన్‌పై ఉన్న ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వ పరంగా అన్ని పార్టీలతో చర్చించామని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు చెప్పాయని, ఇంకా ఇలాంటి సమావేశాలు కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో 22న తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే సమావేశానికి తెలంగాణ ప్రతినిధుల బృందం అన్ని పార్టీలతో కలిపి వెళుతుందని సూచనప్రాయంగా వెల్లడించారు. పలు పార్టీల గైర్హాజరు తాత్కాలికమే అన్న ఆయన భవిష్యత్తులో అన్ని కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీల సమన్వయ బాధ్యత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చూసుకుంటారని జానారెడ్డి వెల్లడించారు.

# రేవంత్ ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో తెలుసు..

తరువాయి భాగం

వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. అలాగే ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అయ్యారని, అందుకే అసెంబ్లీకి రాలేదని ఆరోపించారు. అంతేగాక బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ చేసిన కామెంట్స్‌ను బీజేపీ నేతలు ఎందుకు ఖండించటం లేదని, రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని ఛాలెంజ్ చేశారు. సోషల్ మీడియా అరెస్టుల గురించి మాట్లాడుతూ.. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని, అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మొదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు.

# అమెరికాలో ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

తరువాయి భాగం

పవిత్రాదేవి చిన్న కుమార్తె ప్రగతిరెడ్డి(35)కి సిద్దిపేట సమీపంలోని బక్రిచెప్రియాల్ గ్రామానికి చెందిన రోహిత్‌రెడ్డితో 2016లో వివాహమైంది. ఎమ్మెస్సీ పూర్తి చేసిన ప్రగతి ఉన్నత చదువుల కోసం 2012లో అమెరికాకు వెళ్లారు. భార్యాభర్తలిద్దరు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. ఈ నెల 16న తెల్లవారుజామున 3 గంటలకు ప్రగతిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న కారును.. రాంగ్‌రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొన్నదని, ఈ ప్రమాదంలో ప్రగతిరెడ్డితోపాటు ఆమె పెద్ద కుమారుడు అర్విన్(6), అత్త సునీత(56) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందటంతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దేశంలో 45 శాతం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** దేశవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేల్లో 45 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తాజాగా వెల్లడైంది. 4,092 మంది శాసనసభ్యులు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను సిద్ధం చేశారు. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. 1,861 మంది ఎమ్మెల్యేలు(45 శాతం) తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్లలో ప్రకటించారు. 1,205 మంది (29 శాతం) పై హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు తదితర తీవ్ర అభియోగాలు ఉన్నాయి. ఏపీలోని 175 ఎమ్మెల్యేల్లో 138 మంది(79 శాతం) క్రిమినల్ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆ తరువాతి స్థానాల్లో కేరళ(69 శాతం), తెలంగాణ(69 శాతం), బిహార్(66 శాతం), మహారాష్ట్ర(65 శాతం), తమిళనాడు(59 శాతం) శాసనసభ్యులున్నారు. తీవ్ర నేరాభియోగాలున్న వారిలోనూ ఏపీ ఎమ్మెల్యేలే అత్యధికంగా ఉన్నారు. 98 మంది(56 శాతం)పై ఈ తరహా కేసులున్నాయి. ఆ తరువాత తెలంగాణ(50 శాతం), బిహార్(49 శాతం), ఒడిశా(45 శాతం), ఝార్ఖండ్(45 శాతం), మహారాష్ట్ర(41 శాతం) ఎమ్మెల్యేలున్నారు.

# అంతరిక్షం నుంచి భూమికి

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో దాదాపు తొమ్మిది నెలల పాటు చిక్కుకున్న భారతీయ సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ బుధవారం తిరిగి భూమి మీదకు రానున్నారు. ఆమెతో పాటు సహచర వ్యోమగామి బచ్ విల్మోర్ కూడా రానున్నారు. అమెరికాలోని ఫ్లోరిడా కాలమానం ప్రకారం సాయంత్రం 5.57 గంటలకు (భారత కాలమానం ప్రకారం బుధవారం వేకువజామున 3.37 గంటలకు) వారు ప్రయాణించే క్యాప్సూల్ ఫ్లోరిడా సమీపంలోని సముద్రంలో దిగనుంది. అక్కడి నుంచి ఒక్కొక్కరిని బయటకు తీసుకువస్తారు. వారిని తీసుకురావడానికి వెళ్లిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక ఆదివారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది. దీంట్లో వెళ్లిన నలుగురు వ్యోమగాములు అక్కడి బాధ్యతలను స్వీకరించారు. సునీత, విల్మోర్‌లతో పాటు నాసా వ్యోమగామి నిక్ హ్యాగ్, రష్యా వ్యోమగామి అలెక్సాండర్ గర్బానవ్ కూడా క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో తిరిగి రానున్నారు. వారు కిందకు దిగే కార్యక్రమాన్ని నాసా ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. క్రూ డ్రాగన్ వ్యోమనౌక ప్రయాణ సన్నాహాలు సోమవారం రాత్రే మొదలయ్యాయి.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకే రాజీవ్ యువ వికాస పథకం

- పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు,విశాలభారతి:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిందని పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని,స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఎర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వార రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు,సుమారు 6 వేల కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రాయితీతో రుణం మంజూరు చేయనుందని తెలిపారు.6080%వరకు రాయితీ ఇవ్వడం సంతోశకరం అన్నారు ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కిందన్నారు రేవంత్ రెడ్డి గారు అభివృద్ధి తో పాటు అన్నీ సంక్షేమ పథకాలు రెండు కళ్ళలాగా అమలు చేస్తూ అన్నీ ప్రాంతాలను అన్నీ వర్గాలకు న్యాయం చేస్తున్నాడన్నారు ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమని, పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణను వాయిదా వేయడానికి కుట్ర చేస్తున్న ప్రభుత్వం

**విశాలభారతి,భీమదేవరపల్లి :** తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని,ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబెద్కర్ కూడలి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 7 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, మార్చి 6 న క్యాబినెట్లో ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన అనంతరం 12 వ తేదీన అసెంబ్లీలో చట్టం ప్రవేశపెడతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పకుండా తక్షణమే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్ నాయకులు కండె సుధాకర్, బీసీ సంఘ నాయకులు వేముల జగదీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్లపల్లి ఆశీర్వాదం, వేల్పుల పాపక్క, వేల్పుల రాధ పాల్గొన్నారు.



# పేదలకు సేవలు అందిస్తున్న వసంత చారిటబుల్ ట్రస్ట్

- మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**విశాలభారతి,భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పట్టాభి వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక కాంగ్రెస్ యువజన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, నితిన్ పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రారంభం



**మేడిపల్లి, విశాలభారతి:** మేడిపల్లి మండల విద్యాధికారి నూతన కార్యాలయాన్ని సోమవారం ఎంఈఓ జి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ ను మండల పిఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు ఇ.వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎ. అనిల్ కుమార్, పెద్ది దామోదర్ లు శాలువాతో సత్కరించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యా సంస్థలు, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు.అందరికీ అందుబాటులో ఉండేందుకు సౌకర్యం గా ఉంటుందన్నారు.

# గ్రామీణ యువకుడు... ఉద్యోగాల సాధకుడు

- మూడు పదులు దాటని వయసులో ఉద్యోగాల వేట
- ఆరు ఉద్యోగాలు సాధించిన పేదింటి కుసుమం
- పోటీ పరీక్షల్లో ఆయనకు ఆయనే సాటి , పోటీ
- యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రత్యూష్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**రంగారెడ్డి, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగం సాదించాలనేది చదువుకునే ప్రతి ఒక్కరికీ కల. ఇక ప్రభుత్వ ఉద్యోగానికి డిమాండ్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాదించడమనేది చాలా కష్టమైన పని. తమ కలల కొలువు కోసం యువత సాధనకు నిరంతరం శ్రమిస్తారు.రాత్రి పగలు అనే లెక్క చేయకుండా కష్టపడి చదువుతున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రెండు ,మూడు సార్లు ప్రయత్నం చేస్తే కానీ ప్రభుత్వ ఉద్యోగం రానీ పరిస్థితి. ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటిది.. మూడు పదులు దాటని వయసు యువకుడు మాటలు కాదు చేతలేనని నిరూపించాడు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం చాంద్రాయణ పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి కొండల్ రెడ్డి నర్మదా దంపతులకు కుమారుడు కసిరెడ్డి ప్రత్యూష్ రెడ్డి ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించి విజయం సాధించాడు ఆ యువకుడు. ఎలాంటి కోచింగ్ లేకుండా.. సొంత ప్రిపరేషన్‌తోనే ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ప్రత్యూష్ రెడ్డి పదవ తరగతి భాష్యం పాఠశాలలో పూర్తి చేసిన అతడు ఇంటర్మీడియట్ నారాయణ జూనియర్ కళాశాలలో పూర్తి చేశాడు. తర్వాత స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి పట్టా పొందాడు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సీడీఎస్ , రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషల్ కానిస్టేబుల్ , గ్రూప్ 2 , గ్రూప్ 3 , మరియు గ్రూప్ 4 , ఎస్ఐ ఉద్యోగాలు సాధించాడు. ప్రస్తుతం సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ గా మేడ్చల్ జిల్లా తుర్కపల్లి జనం వ్యాలీ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.

**సేకరణ....**
**గుండెమోని శివకుమార్**
**9951205067**

## వ్యవసాయం చేస్తూ చదివించాము



మాకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ పిల్లలను బాగా చదివించాము. మా కష్టం విలువ తెలుసుకొని ప్రత్యూష్ బాగా కష్టపడి చదువుకొని ఫలితంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అవ్వడం సంతోషంగా ఉంది. భవిష్యత్ లో తాను అనుకున్న ఉద్యోగంలో రాణించాలని కోరుకుంటున్నాం.

**- ప్రత్యూష్ రెడ్డి తల్లిదండ్రులు.... (కసిరెడ్డి నర్మద కొండల్ రెడ్డి)**

## మా అన్నయ్యే నాకు ఆదర్శం



మా అన్నయ్యను ఆదర్శంగా తీసుకొని పోటీ పరీక్షలలో పాల్గొనడం ప్రారంభించాను. టిజిపిఎస్సీ నిర్వహించిన గ్రూప్ 4 నోటిఫికేషన్ లో భాగంగా ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాను , ప్రస్తుతం కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న. ఉద్యోగం చేసుకుంటూనే ఉన్నత స్థాయి ఉద్యోగాలకు చదువుతున్నాను

**- కసిరెడ్డి వెనీల్ రెడ్డి**

## ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో చదివాను

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం పెట్టుకొని చదివాను. నోటిఫికేషన్ లేనప్పుడు 4 లేదా 5 గంటలు చదివాను. నోటిఫికేషన్ విడుదల అయ్యాక దాదాపు 12 నుండి 14 గంటల వరకు చదివాను. కానిస్టేబుల్ గా మొదలైన నా జీవితం ఎస్ఐ తో పాటుగా సీడీఎస్ , గ్రూప్ 2,3,4 ఉద్యోగాలు సాధించాను. ప్రస్తుతం ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న. ప్రస్తుతం నాకు వచ్చిన ఉద్యోగాల్లో గ్రూప్ 2 ఉద్యోగంలో స్థిర పడాలని



అనుకుంటున్నాను. కానీ తన లక్ష్యం సివిల్ సర్వీస్ లో రాణించాలంటున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని ఆలోచించకుండా ఇప్పుడు వచ్చిన నేను సిద్ధంగా ఉన్న అనేటట్లు నిరుద్యోగులు దృఢ నిశ్చయంగా ఉండాలనీ నిరుద్యోగులకు సూచించారు.

**- కసిరెడ్డి ప్రత్యూష్ రెడ్డి**




# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి

- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచన

**సూర్యాపేట,విశాలభారతి:** వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. సోమవారం స్థానిక బస్టాండ్ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ అవగహణ కార్యక్రమం నిర్వహించారు.అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకున్నా, వేగంగా నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధ నలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు.వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, వాహనాలకు అదనపు సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో బాధితులకు అండగా ఉంటాం

- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట,విశాలభారతి:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్స్ హర్షణీయం

- మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు
- సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు

**విశాలభారతి,ఎల్కాతుర్తి:** గత ప్రభుత్వాలు పేరుకే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో జాప్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలోకి ఇచ్చినటువంటి హామీలను దశలు వారిగా అమలు చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ బిసి కులగనన హామీ ప్రకారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా కులగనన చేసి బీసీలకు విద్య,స్థానిక సంస్థ,ఉద్యోగాల్లో 42 శాతము రిజర్వేషన్ ను కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు గాను అందులో హుస్నాబాద్ శాసనసభ్యుడిగా గర్వపడుతున్నామని అన్నారు.ఒక బీసీ బిడ్డగా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదం తెలిపే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ మాజీ మండల యూత్ అధ్యక్షులు అంబాల స్వామి గోడిశాల రాజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ కడారి సురేందర్ కోరేపున్నం మాటూరు సారయ్య అంబాల ప్రశాంత్ (కిట్టు) జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ శ్రీపతి సదానందం గౌడ్ శ్రీపతి బుచ్చి రాములు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి

- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట,విశాలభారతి:** వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. సోమవారం స్థానిక బస్టాండ్ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ అవగహణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకున్నా, వేగంగా నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారు లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధ నలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.




వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, వాహనాలకు అదనపు సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
18.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమే

- బిషప్ దుర్గం ప్రభాకర్ రాష్ట్ర క్రైస్తవ నాయకులు

**సూర్యాపేట, విశాలభారతి:**

మాజీ మంత్రి జగదీష్ రెడ్డినీ సస్పెన్షన్ చేయడం అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే అని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ 5వ వార్డు నందు బేతెస్థ చర్చ్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ బి. ఆర్.యస్. పార్టీ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో. అమలు చేయని హామీలు అబద్ధాలుగా ఉన్నాయంటూ తెలంగాణా స్వరాష్ట్ర ఉద్యమ నాయకులు, ప్రజా సమస్యలు తన ఊపిరిగా భావిస్తూన్న గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు ఇస్తామన్నా హామీలు ఎక్కడ అనీ మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అన్నారు. , జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండింస్తూన్నామని అన్నారు. క్రైస్తవ పాస్టర్స్ కు పది వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ అబద్దాలు చెప్పి ఓట్లు దండుకొని మోసం చేసిందనీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే,బిషప్ ముల్లంగి,జాకబ్ రాజు, సి. హెచ్. కిరణ్ కుమార్, పి. సామెల్, యల్క ప్రభాకర్, బోద లూకా, పి. వి. బోయాజ్, యాకోబు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానించిన మీలా మహదేవ్

**సూర్యాపేట,విశాలభారతి:**



రాష్ట్రంలోని అతిపెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డిని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు సుధా బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేని చంద్రశేఖర్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ఉన్నారు.

# ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు శ్రీరామనవమి వేడుకలు

- శ్రీ వేదాంత భజన మందిరంలో వేడుకల ప్రారంభ సూచికంగా పసుపు కొట్టిన మహిళా భక్తులు.

**సూర్యాపేట, విశాలభారతి:**



జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు 73 వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర రావు తెలిపారు.సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాల ప్రారంభ సూచకంగా సోమవారం మందిరంలో మహిళా భక్తులచే పసుపు కొట్టే కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలకు ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములను స్వామి వారి సన్నిధిలో కొట్టి, అట్టి పసుపును శ్రీరామ నవమి వేడుకల్లో ఉపయోగించనున్నట్లు తెలిపారు.అంతకు ముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వాయణాలు అందజేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి, గండూరి రాధిక, సోమా సుమన్, షీలా శంకర్, రాజు, కందుల పాల్గొన్నారు.



# సామాన్యులకు అందుబాటు ధరలో ఇసుక

- అబ్దుల్లాపూర్ మెట్ లో స్యాండ్ బజార్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలో టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్యాండ్ బజార్ ని ప్రారంభించడం జరిగిందని టి జి ఎం బి సి చైర్మన్ ఇ అనిల్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని స్యాండ్ బజార్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ నందు టిజిఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి స్యాండ్ బజార్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సామాన్యులకు చౌక ధరలో ఇసుకను అందించాలనే ఉద్దేశంతో ఈ సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ స్థానిక మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పండుగల జయశ్రీ రాజు, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు సుప్రసేనారెడ్డి,పసుల రాజేందర్ ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరి పంటకు వాటర్ ట్యాంక్‌తో ఓ రైతు భగీరథ ప్రయత్నం

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఆగమవుతున్న అన్నదాతలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**



మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన బొక్కల గోపాల్ రెడ్డి అనే రైతు తాను సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకున్న తరుణంలో పంటకి అవసరమైన నీరు లేకపోవడంతో చూస్తూ ఊరుకోలేక వాటర్ ట్యాంకర్ సహాయంతో వరి పంటకు నీరందిస్తూ పంటను కాపాడేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నాడు. వాతావరణంలో మార్పులు, పెరిగిన ఉష్ణోగ్రతలతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బావుల్లో నీరు లేక వెలవెల పోతున్నాయి. మొన్నటి వరకు పుష్కలంగా నీరున్న వ్యవసాయ బావులు, బోర్లలో నీటిమట్టం ఒక్కసారిగా తగ్గిపోవడంతో కష్టపడి సాగు చేసిన పంట కళ్ళ ముందే ఎండిపోతుంటే భరించలేక అన్నదాతలు ఆగమైపోతున్నారు. గత పాలకులు గౌరవెల్లి రిజర్వాయర్ తో మండలంలోని అన్ని గ్రామాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికిని, పనులు పూర్తి కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా రైతుల పరిస్థితి ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ఇప్పటికైనా భీమదేవరపల్లి మండలానికి గౌరవెల్లి రిజర్వాయర్ నీళ్లు వచ్చేలాగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.



# జర్నలిస్టులపై సిఎం వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**ఆమనగల్లు, విశాలభారతి:**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని,ఆయన స్థాయికి తగవని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ఎచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ స్థానిక నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమము చేపట్టారు.రేవంత్ సర్కార్ జర్నలిజంపై ఎన్నికల ముందు చూపిన కపట ప్రేమ ఎక్కడపోయిందన్నారు. జర్నలిస్టుల పట్ల,జర్నలిజం పట్ల ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టులకు అసెంబ్లీ వేదికగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ, సాలార్పూర్ ఎంపీటీసీ ప్రియా రమేష్, పాండు నాయక్, సిద్దిగారి వెంకటేష్,గురిగళ్ల రామచంద్రయ్య, నాగార్జున,అంజి నాయక్,డాన్ శ్రీను,కుమార్,వాచా తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**ఆమనగల్లు,విశాలభారతి:**

పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డబ్బుతో సాధ్యంకాని ఉన్నత పదవులను చదువుతో సొంతం చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలంటే భయాన్ని వీడాలని, ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన వారికి మొదటి బహుమతి 5116, రెండవ బహుమతి 2016 అందజేస్తానని లక్ష్మణ్ హామీ ఇచ్చారు. అనంతరం పదవి విరమణ పొందిన విద్యవతమ్మకు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# కంటి వైద్య శిబిరం విజయవంతం

**ఆమనగల్లు,విశాలభారతి:**

జిల్లా అంధత్వ నివారణ సంస్థ,లయన్స్ క్లబ్ ఆఫ్ఆమనగల్లు,రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కే మంజుల దేవి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని నేత్రదానము మహాదానమని పిలుపునిచ్చారు. గ్లాకోమా వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరు 40 సంవత్సరాలు పైబడిన వారు ఖచ్చితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్ అన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 72 మందిని పరీక్షలు నిర్వహించగా 36 మందిని ఐ ఓ ఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రికి తరలించినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి యాదయ్య, హెచ్ ఈ ఓ తిరుపతిరెడ్డి, గోపాల్ రెడ్డి, నాగేశ్వరి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతుల సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల

- పసుపు రైతుల సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల

**బాల్కొండ,విశాలభారతి:**



నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్,బాల్కొండ, నిజమాబాద్ రూరల్, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల,నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముధోల్,ఖానాపూర్ కు చెందిన పసుపు రైతుల సమస్యను మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల జీరో అవర్ లో సభ దృష్టికి తీసుకువచ్చారు.8 నియోజకవర్గాల పసుపు రైతులు పసుపును నిజామాబాద్ గంజ్ కి తీసుకువచ్చి అమ్ముకుంటారు.ఈ సీజన్ ప్రారంభంలో నిజామాబాద్ మార్కెట్ లో రూ. 12వేలు అమ్ముడు పోయిన పసుపు ఇప్పుడు 8వేలకు అమ్ముడు పోతుందని తెలిపారు. ఇదే పసుపును మహారాష్ట్రలోని సాంగ్లి మార్కెట్ కి తీసుకెళ్తే 13 లేదా 14 వేలకు అమ్ముడు పోతుందని అన్నారు.నిజామాబాద్ లోని ఖరీద్ దారులు సిండికేట్ కావడంతో కొందరు అధికారుల సహకారం తీసుకొని ధరను తగ్గిస్తున్నారని చెప్పారు.రైతులు ధర తగ్గి నష్టపోతుండటంతో ఈ మధ్యనే పసుపు రైతులు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున నిరసనలు కూడా తెలియజేసారని అన్నారు.ఒకే రకమైన పసుపు నిజామాబాద్ లో ఒక రేటుకి,సాంగ్లిలో ఒక రేటుకి అమ్ముడుపోవడం జరుగుతుందని తెలిపారు .ఈ సమస్యను పరిష్కరించాలని సభ దృష్టికి వేముల తీసుకువచ్చారు. ఈ మధ్యనే పసుపు బోర్డు ఏర్పాటు కావటంతో రైతులు పసుపుకి మద్దతు ధర వస్తుంది అని ఆశించారు. బిజెపి వాళ్ళు పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు 15వేల మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు.పసుపు బోర్డు ఏర్పడక ముందు గత సంవత్సరం 16వేలు ధర పలికిన పసుపు,ఈ సంవత్సరం బోర్డు ఏర్పడ్డాక 8 వేలు,9 వేలు పలుకుతుందని తెలిపారు.ఖరీదు దారులు సిండికేట్ అయ్యి ఆన్లైన్ లో రెండు మూడు కుప్పలు కొని మిగతావి కొనకపోయే సరికి రైతులు చివరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీద్ దారుల సిండికేట్ కుట్రలను పరిష్కరించి వారిపై చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సాంగ్లి లో పసుపుకు పలుకుతున్న ధర నిజామాబాద్ గంజ్ లో కూడా దక్కేలా చూడాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం, పసుపు బోర్డుతో మాట్లాడి 15వేల మద్దతు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, మ్యానిఫెస్టోలో క్వింటాలు పసుపు 12వేలు కొంటామని హామీ ఇచ్చింది.ఒకవేళ పసుపు ధర 9 వేలకు పోతే మిగతా 3వేలు క్వింటాలుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతులకు చెల్లించాలని వేముల తెలిపారు.

# కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం

**బాల్కొండ,విశాలభారతి:**



భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వాక్యలకు నిరసనగా మండల కేంద్రంలోని సుమంగళి చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్ దిష్టి బొమ్మలను కేసీఆర్,కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దహనం చేశారు.ఈ సందర్భంగ కాంగ్రెస్ నాయకులు బొదిరే స్వామి,జె.జె నర్సయ్య,కుంట రమేష్ మాట్లాడుతు...దళిత నాయకుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటివరకు మేం దళిత నాయకులం అని చెప్పుకునే ఏ దళిత నాయకుడు ఇప్పటివరకు స్పందించకపోవడం చాల బాధకరం అని అన్నారు. స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తమ తీరు మార్చుకోకుంటే అసెంబ్లీలో శాశ్వతంగా ఉండకుండా చేస్తామని,తరిమి కొట్టక తప్పదన్నారు.ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్ధర్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంతరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరాడి రాజు,యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర,పల్లె శేఖర్, మాజీ కౌన్సిలర్ సీఎచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
18.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily



# ఇసుక సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే

- సామాన్యులకు అందుబాటు ధరలో ఇసుక అమ్మకం
- అబ్దుల్లాపూర్ మెట్ లో ఇసుక సరఫరా బజార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి**

అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,టిజిఎంబిసి చైర్మన్ అనిల్ కుమార్ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాకు తావు లేకుండా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు చౌక ధరలలో ఇసుకను అందించనున్నామన్నారు. దూరం, వాహన సామర్థ్యం అనుసరించి ధరలు నిర్ణయించినట్టు తెలిపారు. ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ , మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పండుగల జయశ్రీ రాజు, నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, సుప్రసేనారెడ్డి,పసుల రాజేందర్ ముదిరాజ్, వద్దేపల్లి విద్య విజయేందర్ రెడ్డి, మణెమ్మ రామలింగం, గౌస్ పాషా, రాజశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు..

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**నాచారం, విశాలభారతి:**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ నాచారం డివిజన్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా స్కూల్ ప్రిన్సిపల్ అప్సర్, బారాసా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

GENERAL NEWS

# ఓయూ వీసీ నియంతృత్వ సర్క్యులర్ను వాపస్ తీసుకోవాలి

**ఓయూ, విశాలభారతి:**



ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలను నిషేధిస్తూ ఓయు విసి ఇచ్చిన సర్కులర్ను వాపస్ తీసుకోవాలని కోరుతూ ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కాలేజీ వరకు సోమవారం భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించి, ఓయూ లా కాలేజీ వద్దగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడానికి వెళ్తున్న విద్యార్థి నేతలను పోలీసుల అడ్డుకున్నారు. విద్యార్థి నేతలను అరెస్టు చేసి అంబర్పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండె ధైర్యం, పౌర సమాజానికి పెద్దదిక్కైన ఓయూ విద్యార్థి ఉద్యమాలను నిషేధించడం దుర్మార్గమని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన అందిస్తామని ముఖ్యమంత్రి పదే పదే ప్రకటిస్తూ,ఓయూలో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన వైస్ చాన్సలర్ ఓయూ లో విద్యార్థి ఉద్యమాలను నిషేధించడం దేనికి సంకేతమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వివాదం పై తక్షణమే స్పదించి, ఓయూ ఆత్మగౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఓయూ విద్యార్థుల సమస్యలు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడని వైస్ ఛాన్సలర్, దొడ్డి దారిన విద్యార్థుల నిరసనలు నుండి తప్పించుకోవాలని కుట్ర చేసాడని అన్నారు. తక్షణమే సరక్యులర్ ను వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేనియెడల ప్రతిపక్ష పార్టీలని, ప్రజా సంఘాలను, మేధావులను కలుపుకొని ఉద్యమాని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.



# నాలా పూడికతీత పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పుష్ప

**పటాన్ చెరు,విశాలభారతి:**

రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో సోమవారం కార్పొరేటర్ పుష్ప నగేష్ నాలా పూడికతీత పనులను ప్రారంభించారు. రామాలయం రోడ్డులో ఉన్న బ్రిడ్జి వద్ద నాలాలలో చెత్తను తొలగించడానికి, శుభ్రం చేయించడానికి జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్ ద్వారా సుమారు 40 లక్షలతో లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతి నగర్ కాలనీ ఉస్కేబావి వరకు ఉన్న నాలాలో డిసిల్టింగ్( నాలా పూడికతీత) పనులను ప్రారంభించారు. ఎండా కాలంలో చెత్త చెదారం ఎక్కువ ఉండడంతో నాలా చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో, దోమల బెడద నుంచి ప్రజలను రక్షించడానికి, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ డిసిల్టింగ్ పనులు చేపడుతున్నట్టు కార్పొరేటర్ పుష్ప తెలిపారు. ఇంజనీరింగ్ ఏఈ దివ్య జ్యోతి, ప్రభాకర్ రెడ్డి, నరేంద్ర బాబు ,ప్రవీణ్ కుమార్,ప్రతాప్ రెడ్డి,శ్రీ సాయి నగర్ అధ్యక్షులు వీర్శెట్టి, గోవర్ధన్ రెడ్డి, మహాగోళి, మునీందర్, వెంకట్ రావు, ఆకుల రవి,గోపాల కృష్ణ, అనంతయ్య, నాగరాజు, నాగ సంగప్ప తదితరులు పాల్గొన్నారు.




# 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ దిర్శించర్ల పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు తమ తమ అనుభవాలను, ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ,ఉపాధ్యాయుల పట్ల మేము ఎంతో క్రమశిక్షణతో మంచి విద్యాభ్యాసాన్ని పొందినామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో 100శాతం ఫలితాలు తో పాటు ,మండల స్థాయిలో అగ్రస్థానంలో ఉండే విధంగా మీరంతా కష్టపడి, మంచి ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరుతూ, పిల్లలకు ఆశీస్సులు అందించారు.తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో తోటి విద్యార్థులను,ఉపాధ్యాయులను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్ మాష్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం జి శ్రీదేవి, వి శ్రీనివాసరావు,జె శ్రీనివాస్,సిహెచ్ ప్రభాకర్ రెడ్డి,ఏ అశోక్,ఎన్ విజయకుమార్, సైదా బి నూర్జహాన్, పిడి శ్రీనివాస్, నెల్సన్, రాములు,ఇందిరా పాల్గొన్నారు.




# నూతన వస్త్రాలు పంపిణీ

**నేరేడుచర్ల, విశాలభారతి:**

లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు దాసారం ప్రాథమిక పాఠశాలలో సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ వారి ఆర్థిక సాయం, వారి సౌజన్యంతో సుమారు 10,000 వేల రూపాయల విలువ గల నూతన వస్త్రాల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అనేది సేవా మార్గంతో పనిచేస్తుంది. లయన్స్ క్లబ్ విద్యా రంగానికి, వైద్య రంగానికి,నిరుపేదలకు ప్రాధాన్యత నిస్తుంది.విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని, ఇంగ్లీషు భాషను చక్కగా నేర్చుకోవాలని కోరనైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ రాణి, ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య,ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్,ఉప్పాల లక్ష్మారెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, చిలక రాజ్ శ్రీనివాస్, గ్రామస్తులు రమ్య,తదితరులు పాల్గొన్నారు.



# పన్నులు చెల్లించి ప్రజలు సహకరించండి

**బాల్కొండ,విశాలభారతి**

ఆర్థిక సంవత్సరం చివరి దశకు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మున్సిపల్ కు చెల్లించాల్సిన బకాయి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ కోరారు. సోమవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో పన్నుల వసూళ్ల కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించి పట్టణం అభివృద్ధికి దోహద పడాలని అన్నారు.మార్చి చివరి నాటికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించి అనవసర జరిమానా బారిన పడకుండా చూసుకోవాలన్నారు.లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు లేదా ఆస్తి జప్తు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం మైనారిటీ రెసిడెన్సియల్ హాస్టల్ ను పరిశీలించారు. స్టూడెంట్స్ కు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పన్నుల ప్రత్యేక బృందం సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డి ని కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు ఎం నరేందర్ రెడ్డి సోమవారం ఉదయం గచ్చిబౌలిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గడ్డి అన్నార వ్యవసాయ మార్కెట్ కమిటీ సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, కమిటీ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, నవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:**

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 16 వరకు సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 16 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ సర్వే సందర్భంగా సూర్యాపేట పట్టణంలో అనేక సమస్యలు పార్టీ దృష్టికి వచ్చిందన్నారు. సూర్యాపేట పట్టణంలో శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. అనేక వార్డులలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు.ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ సదుపాయం మరియు సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ కి వివరించడం జరిగింది. కార్పోరేటర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో సమీక్షించి పటిష్టమైన ప్రణాళికతో కాలనీవాసుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కాలనీవాసులకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి , సంక్షేమ సంఘం సభ్యులు సుధాకర్ రెడ్డి , మాధవ రెడ్డి , జంగా రెడ్డి , మల్లారెడ్డి , కరుణాకర్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

- కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్లోని నరసింహారావు నగర్ లో భూగర్భ డ్రైనేజీ మాన్ హోల్స్ చెత్తాచెదారంతో నిండి తరచూ మురుగునీరు రోడ్లపై ప్రహవిస్తూ కాలనీవాసుల అవస్థలు పడుతున్నారని, అదేవిధంగా కాలనీలో ఇంటర్నల్ పోల్స్ లేనందువల్ల కరెంటు తీగల వల్ల కాలనీవాసులకు ప్రమాదకర పరిస్థితిలు ఏర్పడుతున్నాయని, సమాచారం రావడంతో కార్పొరేటర్ సంబంధిత జల మండలి మరియు విద్యుత్ శాఖ సిబ్బందితో కాలనీలో పర్యటించి వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కార్పొరేటర్ తెలపడం జరిగింది. ఈ పరిశీలనలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి ,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
18.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టొద్దు

- ప్రజావాణికి 72 ఫిర్యాదులు
- అధికారులకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ నుండి 40, ఇతర శాఖల నుండి 32, మొత్తం 72 దరఖస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ముకుందాపురంలో మెగా హెల్త్ క్యాంపు



**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండలంలోని ముకుందాపురం గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు,గ్రామంలోని ప్రజలందరినీ పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపు తీసుకొచ్చి డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి, బిపి,షుగర్,ఆస్తమా ,టీబి ఇలా రకరకాల వ్యాధులకు సంబంధించి అక్కడే పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు.వ్యాధి తీవ్రతను బట్టి వారికి చికిత్సను చేశారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగిడి నవీన్,పంచాయతీరాజ్ సెక్రెటరీ వెంకట్ ,మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

- భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
- సుధీర్ రెడ్డి పై ఏసీపీ, సీఐలకు ఫిర్యాదు.
- ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన.
- పోలీస్ స్టేషన్లో కంటనీరు పెట్టిన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్.



**ఎల్బీనగర్ విశాలభారతి:**

హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ని కించపరుస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యల పై ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్.కొంత కాలంగా ఎమ్మెల్యే వేధింపులకు మాట్లాడుతున్నారని, ఇప్పుడు మాటలతో అవమానిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో కంటతడి పెట్టిన కార్పొరేటర్ సుజాత నాయక్ ఎల్బీనగర్ లోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సుధీర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ .. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. సుధీర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని, ఎమ్మెల్యే ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు..బానోతు సుజాత నాయక్ మాట్లాడుతూ.. గిరిజన మహిళనైన నాకు ఇంత అవమానమా..? నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ, నా కుటుంబాన్ని బజార్లో పడేస్తూ సుధీర్ రెడ్డి ఇంత నీచంగా మాట్లాడతావా? నన్ను, మా కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేశాడని ఆరోపించారు. ఏం మేము రాజకీయాల్లో ఉండొద్దా? గిరిజన బిడ్డనని ఇంత అలుసుగా మాట్లాడతావా...?

ఎస్సీ ఎస్టీ లు అంటే ఇంత చులకనా? సుధీర్ రెడ్డి, నీవు అహంకారం తో మాట్లాడితే మేము పడలా?మీకు భార్య, కోడళ్ళు ఉన్నారు కదా .. వారిని ఎవరైనా అంటే ఇలాగే భరిస్తావా..?ఎక్కడో మన్సూరాబాద్ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో నన్ను ఉద్దేశించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడడం ఏమిటీ? నాకు న్యాయం జరిగేంతవరకు.. సుధీర్ రెడ్డిని వదిలిపెట్టను. ఎల్బీనగర్లో నీ ఆటలు సాగుతలేవని, ఇంత దిగజారుడు మాటలు మాట్లాడుతున్నావు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కమిషన్, పోలీసులకు ఫిర్యాదు చేశాను . చట్ట ప్రకారం రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వారు నాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. నాకు జరిగిన ఈ అవమానం మరో గిరిజన మహిళకు జరగవద్దని.. ఇలా అహంకారంతో మాట్లాడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాను. సుధీర్ రెడ్డి కేసు పై నమోదు చేసి అరెస్టు చేసేంతవరకు ఊరుకునేది లేదు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన సిగ్గుచేటు అని జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. ఆయన ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారు కదా ఇలా మాట్లాడతారా అని ప్రశ్నించారు. మనసురాబాద్ లో జరిగిన గొడవకు సుజాత నాయక్ కి ఏం సంబంధం పని ప్రశ్నించారు. తోటి కార్పొరేట్ అయిన సుజాత నాయక్ కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు అసెంబ్లీ నడుస్తుంటే అక్కడికి వెళ్లకుండా సుధీర్ రెడ్డి రోడ్లపై చిల్లర కొట్లాటలు చేస్తున్నాడని విమర్శించారు. బీజేపీ బీఆర్ఎస్ వాళ్ళ చిల్లర గొడవలను కాంగ్రెస్కు అంటిస్తున్నారని విమర్శించారు.విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సుధీర్ రెడ్డిని అరెస్టు చేసే అంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డినీ అరెస్టు చేసేంతవరకు వదిలిపెట్టేది లేదని ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, చెన్నగోనీ రవీందర్ గౌడ్, నర్సింహా యాదవ్, డైరెక్టర్లు బుద్ద సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు,బొంగు వెంకటేష్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్ మహిళా నాయకురాళ్ళు కళ్లెం సుజాత రెడ్డి, అక్కనపల్లి రాజేశ్వరి, రజినీరావు, వసంత, భాను, అనసూయ, మణిశ్రీ,మమత, తోకటి కిరణ్, గోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఉమేష్ గౌడ్, గణేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఓరుగంటి నరేష్, రవీందర్ గౌడ్,కారుకొండ శివకుమార్, జక్కా సందీప్ , ఎస్కే మున్నా తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- పట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
- ఐఎన్టియుసి ఎస్ డబ్లుయు పట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

కార్మికుల సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్రెడ్ యునియన్ కార్పొరేషన్ ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఎస్ డబ్లుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జి అబ్రహం, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ల సమక్షంలో సోమవారం ఈ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో ఐఎన్టియుసి జండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డిపో కార్మికులకు ఐఎన్టీయూసీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కార్మిక చట్టాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడుతోందని చెప్పారు. ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం డిపో గౌరవ అధ్యక్షులుగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్, డిపో అధ్యక్షులుగా ఎండీ సిరాజ్, కార్యదర్శిగా పరమేష్, కోశాధికారిగా బాలకిషన్, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ కల్పన, సహా కార్యదర్శులుగా పి సునీత, జోనల్ కమిటీ సభ్యులుగా యాదగిరి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, శ్యామ్ లాల్, సొప్పరి రవికుమార్, ఐఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటి భాస్కర్, నాయకులు తోట మనోజ్, సాయికుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఆడాలి

**హైదరాబాద్,విశాలభారతి:**

ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ భగత్ సింగ్ యువజనోత్సవలు సందర్భంగా హెచ్ ఎండబ్ల్యూ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఫైనల్ మ్యాచ్ ని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, అంబర్ పేట్ సిఐ అశోక్,డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యువజన ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ క్రికెట్ లీగ్ పేరు తో చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. హైదరాబాద్ హైదరాబాద్ నగరంలో విద్యార్థులను, యువత ను సమీకరించి ఆటల పోటీలు నిర్వహించడంతో వారి యొక్క ప్రతిభ బయటికి వస్తుంది అన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు జేకే శ్రీనివాస్, హైదరాబాద్ కార్యదర్శి అశోక్ రెడ్డి, లెనిన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు జావీద్,హాస్మి బాబు, నాగేందర్, లిఖిత, రమ్య పాల్గొన్నారు.

# శ్రీ లొద్ధి రామన్న కల్యాణ మహోత్సవానికి రండి

- పీసీసీ అధ్యక్షుడిని ఆహ్వానించిన పిప్రి గ్రామస్తులు



**బాల్కొండ,విశాలభారతి:**

శ్రీ లొద్ధి రామన్న కల్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన వీడీసీ సభ్యులు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆహ్వానించారు.పిప్రి వీడీసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పీసీసీ అధ్యక్షుడిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబానికి లొద్ధి రామన్న ఆలయంతో అనుబంధం ఉంది.అను బంధం ఉన్న ఆలయ ఉత్సవాల్లో పాల్గొనాలని వీడీసీ సభ్యులు కోరారు.అందుకు స్పందించిన పీసీసీ అధ్యక్షుడు అవకాశం ఉంటే తప్పకుండ హాజరు అవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు గుర్జికింది లింబాద్రి,గొల్ల లింబన్న, లోక్కిడి అశోక్,ఆరిగేల జనార్ధన్, పతాని జేమ్స్ పాల్గొన్నారు.



# "ఆశాల" ఆశలను ఆవిరి చేస్తున్న ప్రభుత్వం

- సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదు
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో వేతనాల పెంపు జాడే లేదు
- మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఆశాలు

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

రాష్ట్రవ్యాప్తంగా 2023 లో ఆశా కార్యకర్తలు 15 రోజుల నిరవధిక సమ్మె అనంతరం అప్పటి హెల్త్ డైరెక్టర్ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ .18,000/లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, భీమదేవరపల్లి మండల ఆశా కార్యకర్తలు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2024 లో ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. అప్పటినుండి మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. పట్టించుకునే నాధుడే కరువైపోయాడు.

**డిమాండ్లను పరిష్కరించాలి**

సిఎస్ఎం పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం, ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఆశాలకు పని భారం తగ్గించాలి. పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించి, న్యాయబద్ధమైన డిమాండ్లను అమలు పరచాలని కోరుతున్నారు.



# సుందరగిరిలో చలివేంద్రం ప్రారంభించిన బీజేపీ నాయకులు

**చిగురుమామిడి, విశాలభారతి:**

హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు JSR జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన JSR అన్న చలి వేంద్రాన్ని బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు JSR గారు సుందరగిరి గ్రామంలో వరుసగా నాల్గవ సంవత్సరం చలి వేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అని అన్నారు. ఈ చలి వేంద్ర కేంద్రం ద్వారా చల్లటి స్వచ్ఛమైన మినరల్ వాటర్ ఉచితంగా అందిస్తున్నారని, ప్రజలు,బాటసారులు,ప్రయాణికులు చలి వెంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, రమేష్,శరత్ కుమార్, మామిడి రమేష్, దినేష్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,బండి సందీప్,మామిడి అనిల్, పెసరు పర్శరాములు, అంజి, జంగా శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్, అజయ్, వరుణ్,రాహుల్,సాయి,అజయ్,తిరుపతి,మధు,సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొప్పుల నరసింహారెడ్డి

**పెద్ద అంబర్ పేట్:**

విశాలభారతి: హయత్ నగర్ డివిజన్ మహా గాయత్రి కాలనీ పార్క్ ఎదురుగా రాంరెడ్డి చికెన్ మార్కెట్ ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరు వారు మాట్లాడుతూ సరసమైన ధరలకు అందించి అభివృద్ధిలోకి రావాలని కొనియాడారు. నిర్వాహకులు రేవంత్ గౌడ్ మాట్లాడుతూ షాప్ ప్రత్యేకతలు హోల్సేల్ రిటైల్గా డోర్ డెలివరీ వివాహాది శుభకార్యాలకు ఆర్డర్లపై చికెన్ సప్లై చేయబడును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్ పారంద సాయి వేముల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
18.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## గూడెం వారి వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



పటాన్ చెరు,విశాలభారతి

పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియల్లో పాల్గొన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల, విశాలభారతి:

కడవెండి గ్రామానికి చెందిన పంతం లక్ష్మి మరణించగా వారి అంత్యక్రియలు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం,చిల్పూర్ మండలంలో జరుగగా ఈ రోజు వారి భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అంత్యక్రియలలో పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొన్నారు. వారి వెంట పాలకుర్తి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసంపల్లి మహేందర్,సుడిగాలి నరేష్,పంతం రవి, పంతం యాదగిరి,గువ్వల ఎల్లయ్య,గువ్వల శ్యామ్,పంతం అశోక్,పంతం అజయ్,తోటకూరి రమేష్,పత్తేపురపు శేఖర్,ఆకుల సంతోష్,తదితరులున్నారు.



## సారా స్థావరాలపై పోలీసుల దాడులు

దేవరప్పల, విశాలభారతి:

మండలంలోని సారా బట్టిలపై దాడులు నిర్వహించినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. మండలంలోని బంజార తండాకు చెందిన భానోత్ శ్వేత ఇంట్లో గుడుంబా తయారు చేయడానికి బెల్లం పాకం నిలువ చేసిందని, సమాచారం రాగా అక్కడికి వెళ్లి చూసేసరికి 200 లీటర్ల బెల్లం పాకం నిలువ ఇంటర్లో సార 2లీ"నిలువ చేసి ఉండగా, వాటిని ధ్వంసం చేసి వారిపై చట్టరీత్యా చర్య కొరకు ఎక్సైజ్ శాఖకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోకి బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, సార కాసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని, అన్నారు.ఈ ఆపరేషన్ లో దేవరుప్పుల పోలీస్ సిబ్బంది, యాకేష్, అశోక్, పిసీలు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష

- పాల్గొన్న అడ్డగూడూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

అడ్డగూడూరు, విశాలభారతి:

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఉమ్మడి నల్లగొండ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాదిగల జనాభా దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ కల్పించి A,B,C,D నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేసి వర్గీకరణకు పూర్తి చట్టభద్దత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శాంతియూత నిరసన నిరహార దీక్షలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా నాయకులు గూడెపు పాండు ,పరమేష్ గూడెపు ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ , అధికార ప్రతినిధి పనుమటి సతీష్ ,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు గజ్జెల్లి రవి,మండల ఎమ్మార్పీఎస్ బాలెంల అయోధ్య ,బాలెంల మల్లేష్ ,పోలేపాక అబ్బులు, బాలెంల రాజు,గజ్జెల్లి క్రిష్ణ,డప్పు యాదగిరి,బాలెంల బాబురావు,డప్పు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పాలకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీమతి వెంకటలక్ష్మి అధ్యక్షతన చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్గా బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ గార్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాపై నమ్మకంతో ఈ యొక్క దేవాలయ చైర్మన్గా మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రాంత విద రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పుర ప్రముఖులు దేవాలయాభివృద్ధికి సహకరించాలని అయన కోరారు. సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నూతనకల్, విశాలభారతి:




చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ వర్కర్స్ వేతనాలు గత ఐదు నెలల నుండి ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహించడన్ని నిరసిస్తూ ప్లాంట్ ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఫ్ టియు) అధ్యక్షులు ఎల్. రమేష్ పాల్గొని మాట్లాడుతూ జీతభత్యాల కోసం ప్రతిసారి ధర్నాలు ఆందోళన నిర్వహించడం పరిపాటిగా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే కుటుంబ పోషణ భారంగా మారిందని దీనిని యాజమాన్యం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ భార్యలు పనిచేసి డబ్బులు ఇస్తే మేము పెట్రోల్ పోసుకొని డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి ఈ కంపెనీలో ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి వేతనాల చెల్లించాలని పదేపదే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన అనేక తేదీలు వాయిదాలు వేస్తున్నారని, ఐదు నెలల వేతనాలు చెల్లించకపోతే సమ్మె చేస్తామని తెలియజేసిన స్పందించడం లేదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మొగుళ్ళ గోపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య,చంద్రయ్య, ఘంటా రామ కృష్ణ,సైదులు,రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు

నూతనకల్, విశాలభారతి:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడం కోసం అనేక లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన డబల్ బెడ్లు ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలుస్తున్నాయి. మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు పంచకపోవడంతో శిధిలావస్థకు చేరుకున్నాయి .కిటికీలు, తలుపు తలాలు పగలగొట్టి మద్యం సేవించే వారికి అడ్డగా నిలుస్తుంది .నీళ్ల కోసం ఇంటి పైకప్పు పై ఏర్పటు చేసిన ప్లాస్టిక్ డ్రమ్ములు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిందపడేసి పగలగొట్టారు. పైపులను విరగగొట్టారు ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలకు విలువ లేకుండా పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి అర్హులైన పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని గ్రామ ప్రజలు ,ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మహిళలే నవసమాజ నిర్మాణ కర్తలు

- వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానం, కుట్టుమిషన్ల పంపిణీ

మణుగూరు, విశాలభారతి:

మహిళలు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే మెరుగైన సమాజ నిర్మాణం కోసం సమయాన్ని వెచ్చించి లాభాపేక్ష లేకుండా సేవ చేయడం అభినందనీయమని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయినగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఇరువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి, సమాజ సేవలో వివిధ రూపాల్లో లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న మహిళలను, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, అంజలిలతో కలిసి సన్మానించి జ్ఞాపికలు అందజేసి మాట్లాడారు. మహిళలే నవ సమాజ నిర్మాణ కర్తలని పిల్లలకు ఆది గురువు తల్లి అవుతుందని ఆమె నేర్పే విద్యాబుద్ధులతోనే గురువులు, లాయర్లు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తయారవుతారని అలాంటి మహిళల సేవలు గుర్తించాల్సిన ఆవశ్యకతను గుర్తించి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సమాజసేవలో మమేకమవుతున్న పలువురు మహిళల సేవలను కీర్తిస్తూ నాగులజ్యోతి, చిత్తలూరి ఉమ, లంకా సూర్యకుమారి, పారుపల్లి పద్మజ, బంగారు సంధ్య, దేవులపల్లి సూర్యకుమారి, దోసపాటి స్వర్ణలను సన్మానించినట్లు తెలిపారు. అనంతరం మణుగూరు చెందిన శ్రావణ లక్ష్మి, లావణ్యలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరులో సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని, మణుగూరులో వాసవీ సురక్ష బస్టాండ్ నిర్మించడం, మణుగూరు ముంపునకి గురైన సందర్భంలోనూ వాసవీ క్లబ్ ఎన్నో విశేషమైన సేవలందించి మణుగూరు ప్రజలకు అండగా నిలిచింది అన్నారు. కార్యక్రమంలో మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, జోన్ చైర్మన్ దొసపాటి స్వర్ణ, ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషుబాబు, జిల్లా పీ ఆర్ ఓ కడవెండి విశ్వనాథగుప్తా, మాజీ డిస్ట్రిక్ట్ జోన్ చైర్మన్ దింటకుర్తి బ్రహ్మయ్య, వర్తక సంఘం ఉపాధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## సూరయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
- సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి

నూతనకల్, విశాలభారతి:

మండలంలోని తాళ్ల సింగారం గ్రామ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తండు శ్రీనివాస్ తండ్రి తండు సూరయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డిలు అన్నారు. సోమవారం తళ్ళసింగారం గ్రామంలో ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతల కోసం సూరయ్య ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తండు సత్యనారాయణ గౌడ్, డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పల్స లింగయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రావు, మాజీ ఎంపిటిసి చిత్తలూరి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బత్తిని వెంకటేష్, రేణిగుంట్ల రాజలింగం, జటంగి గణేష్ యాదవ్, నెల్లుట్ల రవి, యాకస్వామి, కేతావత్ బానియా, గుగులోతు నిమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడిన ఉపేక్షించేది లేదు

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

ఎల్బీనగర్ ,విశాలభారతి:

మన్సూరాబాద్ డివిజన్లోని సుమారు రూ: 60.00 లక్షల వ్యయంతో కూడిన సీ.సీ రోడ్డు మరియు ఓపెన్ జిమ్కు సాంక్షన్ అయిన అభివృద్ధి పనులను పలు కాలనీలలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు,సభ్యులతో కలిసి ప్రజలు కట్టిన టాక్స్ లతో వచ్చిన అభివృద్ధి పనులను శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మేము రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా నాయకుడిగా చేసిన అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా మీరు ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించిన శైలికి, సమయం చెప్పు,స్థలం చెప్పు అక్కడ శంకుస్థాపన ఎలా చేస్తావో చూస్తాం, అని దమ్ముందా,ధైర్యం ఉందా అని రెచ్చగొట్టే మాటల ధోరణితో కుటిల రాజకీయాలను చేసే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యేకి, ఎమ్మెల్యే అనుచరులకే సబ్బబ్మని తెలియజేసుకుంటూ, మేము ప్రజలు కడుతున్న టాక్స్ లతో వచ్చిన శాంక్షన్ లను కాలనీవాసులతో కలిసి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసుకోవడం జరిగింద్దన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మ రావు,నరసింహ యాదవ్, కడారి యాదగిరి,రోహిత్ పరంకుశం,కోటయ్య,ఎం.రవి మరియు బిజెపి డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, రామేశ్వర్,ఆదినారాయణ,కొండల్ రెడ్డి, యాంజల జగన్,కృష్ణ రెడ్డి,శ్రీధర్ గౌడ్, బాలాజీ నాయుడు,లింగ చారి,సాయి రామ్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి,రమేష్ చారి,నక్క సాయి దీప్,చంద్రశేఖర్ రెడ్డి,రమణ గౌడ్, సోమనాథ్,మోహన్ రెడ్డి,జయ తేజ, కే.మాధవి,మంగ రెడ్డి,సంపత్ గౌడ్, రోహిత్ రెడ్డి, గోపి, పుట్ట, వెంకట్ ,సిద్దు మరయు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

# పవర్‌ఫుల్ కాస్టింగ్ సర్‌ప్రైజ్!



విజయ్ దేవరకొండ నటిస్తున్న పాన్ ఇండియా సినిమా 'కింగ్‌డమ్' పై అంచనాలు రోజు రోజుకూ మరింత పెరుగుతున్నాయి. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ డిఫరెంట్ జానర్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్స్ ట్రెండ్‌లో ఉండగా, ఈ సినిమా కూడా అదే రూట్‌లో పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలను రెట్టింపు చేయగా, బిగ్ స్కేల్ ప్రొడక్షన్ వాల్యూస్, ఇంటెన్స్ యాక్షన్ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లు, మేకింగ్ పరంగా అత్యుత్తమ క్వాలిటీని అందించేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నాయి. విజువల్ ట్రీట్‌గా సినిమాను తీర్చిదిద్దడానికి గౌతమ్ తిన్ననూరి గ్రాండ్ మేకింగ్‌కి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. కథ నేటివిటీతో నిండిపోయి ఉండేలా, ప్రధాన పాత్రలు కూడా డిఫరెంట్ షేడ్స్‌లో ఉండేలా ప్లాన్ చేశారట. ఇదిలా ఉంటే, ఈ సినిమా మ్యూజిక్ కోసం అనిరుధ్ రవిచందర్ పని చేస్తుండటం మరో హైలైట్. తాజాగా 'కింగ్‌డమ్'లో కీలక పాత్రలో టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ నటిస్తున్నాడనే వార్త వినిపిస్తోంది. మాస్, క్లాస్ మూవీల్లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్, ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు అన్నయ్య పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ క్యారెక్టర్ ఓ బలమైన ఎమోషనల్ కోర్‌ను కలిగి ఉంటుందని టాక్. గతంలో సత్యదేవ్ విలక్షణమైన పాత్రలు పోషించినా, ఇది పూర్తి స్థాయిలో సినిమా ప్లాట్‌ను ముందుకు తీసుకెళ్లే కీలకమైన రోల్‌గా ఉండబోతుందని చెబుతున్నారు. విజయ్‌తో ఆయన కెమిస్ట్రీ, తెరపై వారి యాక్షన్ మోమెంట్స్ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశం ఉందట. సత్యదేవ్ ఎంట్రీతో సినిమాపై క్యూరియాసిటీ మరింత పెరిగింది. ఇప్పటికే విజయ్ దేవరకొండ లుక్, సినిమాలో ఆయన పవర్‌ఫుల్ షేడ్స్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించగా, ఇప్పుడు క్యాస్టింగ్ విషయమై మరిన్ని అంచనాలు పెరిగాయి. పీరియాడికల్ యాక్షన్ మూవీగా రూపొందుతున్న ఈ చిత్రంలో, యుద్ధం నేపథ్యంలో కుటుంబ బంధాలు, మానవ సంబంధాల అంశాలు కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సత్యదేవ్ పాత్ర సెంటిమెంట్‌కు బలాన్ని చేకూర్చేలా ఉండే అవకాశం ఉంది. కింగ్‌డమ్ మే 30న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మేకర్స్ త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్ మూవీగా నిలిచే ఈ ప్రాజెక్ట్, ఆడియన్స్‌కు సరికొత్త అనుభూతిని ఇవ్వబోతుందన్న నమ్మకం ఉంది. మరి సత్యదేవ్ పాత్ర సినిమాకి ఎంతవరకు ప్లస్ అవుతుందో చూడాలి.

# జీవితంపై కృతి ఫిలాసఫీ!

పవన్ కళ్యాణ్ సరసన తీన్ మార్, సుమంత్ సరసన బోణి చిత్రాల్లో నటించింది కృతి కర్బంద. చివరిగా చరణ్ `బ్రూస్ లీ` చిత్రంలో సిస్టర్ పాత్రలో నటించింది. కానీ కృతికి హిందీలో అవకాశాలు రావడానికి కలిసొచ్చింది. మల్టీస్టారర్ హౌస్ ఫుల్ 4 -పాగల్ పానీ.. చెహ్రే లాంటి భారీ చిత్రాల్లో నటించింది. తమిళంలో `వాన్` అనే చిత్రంలోనూ నాయికగా నటించింది. తానిష్ - 14 పేరే లాంటి చిత్రాలలో చివరిగా నటించింది. ఇప్పుడు నటిగా తన కెరీర్ దాదాపు ముగిసింది. మరోవైపు తన ప్రియుడిని పెళ్లాడి హ్యాపీ లైఫ్ లోకి అడుగు పెట్టింది. కృతి కర్బందా సహనటుడు పుల్కిత్ సామ్రాట్ తో డేటింగ్ చేసింది. వీరే కి వెడ్డింగ్- పాగల్‌పంతి -తాయిష్ చిత్రాలలో పుల్కిత్ కృతికి సహనటుడు. ఈ జంట 2019 నుండి రిలేషన్ షిప్ లో ఉన్నారు. తర్వాత పెళ్లి వేడుక నుంచి ఫోటోలు వైరల్ అయ్యాయి. మరోవైపు కృతి రెడ్ హాట్ బికినీలో ఎంతో జోష్ ఫుల్ గా కనిపించిన ఫోటోలు అంతర్జాలంలోకి వచ్చాయి. చేతి వేళ్లలోంచి జారిపోతున్న ఇసుకను చూపిస్తూ ఇలా జారిపోనివ్వకండి అని రాసింది. ఇన్ స్టాలో ఈ ఫోటోషూట్ తో పాటు అందమైన క్యాప్షన్ ఇచ్చింది. సోమవారం మంత్రం జపించి సూర్యుడిని తరించండి.. ఇసుక మీ వేళ్లలోంచి జారిపోనివ్వండి. ఎల్లప్పుడూ మీ గురించి బెస్ట్ విషయాలు తెలిసిన వ్యక్తిని వివాహం చేసుకోండి అని కూడా సందేశం ఇచ్చింది. కృతి కెరీర్ పరంగా చాలా విషయవంతమైన చిత్రాల్లో నటిస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.